పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 23, 2019.

రాష్ట్ర ప్రభుత్వం నవశకం పథకం ద్వారా 4 నుండి 5 కోట్ల కుటుంబాలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టిందని ఎక్కడ గ్యాఫ్ లేకుండ డేటా సేకరించాలని పౌరసరఫరాల శాఖ సెక్రటరీ మరియు కమీషనర్ కోన శశిధర్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. శనివారంనాడు అమరావతి నుండి సివిల్ సప్లయి కమీషనరు జిల్లా కలక్టర్లతో నవశకం పథకం అమలుపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయి కమీషనర్ కోన శశిధర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సెక్రటరీయట్ స్థాయిలో ప్రతిరోజు సర్వే చేయడం జరుగుతోందని, వాటిలో వచ్చే ఇబ్బందులను అధిగమించడానికి ఫవర్ ఫాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. నవశకం పోర్టల్ లో డేటా ఎంట్రీ చేయాలని నవశకం గ్రూప్‌కు గ్రామ, వార్డు సెక్రటరియేట్ వాలంటీర్లు, వెల్ఫర్ ఎడ్యూకేషన్ అసిస్టెంట్స్, విలేజ్ సెక్రటరీస్ డిజిటల్ అసిస్టెంట్స్‌ను రూరల్ లోను, అర్భన్‌లో వార్డు డవలప్‌మెంట్ సెక్రటర్సీ వార్డు ఎడ్యూకేషన్ సెక్రటరీలను తదితరులను ఇవ్వడం జరిగిందని వారిని మ్యాపింగ్ చేయాలని సివిల్ సప్లయి కమీషనర్ తెలిపారు. ఎమ్.పి.డి.ఓలు సెక్రటరీయట్ ఉద్యోగులను మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ నవశకంనకు సంబంధించి గ్రామసభలు నిర్వహించి డేటా సేకరణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎమ్.పి.డి.ఓలు సెక్రటరియేట్ ఉద్యోగుల మ్యాపింగ్‌కు చర్యలు చేపట్టారని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెసి జి.లక్ష్మీశ, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ అభిషిక్త్ కిశోర్, రంపచోడవరం ఐటిడిఏ పిఓ నిషాంత్ కువుార్, రాజమహేంద్రవరం సబ్ కలక్టరు మహేశ్ కుమార్ రవిరాల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)